# బిఎస్ఎన్ఎల్ అధికారులు మరియు ఉద్యోగుల యూనియన్లు/ అసోసియేషన్ల సంయుక్త కార్యాచరణ కమిటీ

బిఎస్ఎన్ఎల్ పై ప్రభుత్వ దాడిని ఎదుర్కోవడానికి, బిఎస్ఎన్ఎల్‌లోని మూడు లక్షల మంది ఉద్యోగుల కుటుంబాల భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకోవడం అత్యంత ఆవశ్యకం అన్న విషయాన్ని జాయింట్ యాక్షన్ కమిటీ గుర్తించింది. ఈ ఆశయ సాధన కోసం ఈ క్రింది కార్యాచరణను ప్రకటించింది.

**'ఎంప్లాయీస్ అవేర్‌నెస్ వీక్' పాటించండి!**

బిఎస్ఎన్ఎల్‌లోని ఉద్యోగులలో సంస్థ సర్వీసుల మెరుగుదలపై చైతన్యం కల్పించడానికి, ఉద్యోగుల నుండి సంస్థను లాభాలబాటలో నడపడానికి తగిన సూచనలు తీసుకోవడం లక్ష్యాలుగా 18-4-2011 నుండి 24-4-2011 దాకా వారంరోజుల పాటు సంయుక్త బ్రాంచి, జిల్లా సమావేశాలను నిర్వహించాలని జెఎసి పిలుపునిచ్చింది. వినియోగదారునికి సంతృప్తికరమైన సేవలు అందించడానికి ఉద్యోగుల నుండి తగిన సూచనలు తీసుకునే లక్ష్యంతో ఈ సమావేశాలు నిర్వహించాలి.

**'కస్టమర్ డిలైట్ మంత్' పాటించండి!**

1-5-2011 నుండి 31-5-2011 వరకు కస్టమర్ డిలైట్ మంత్‌గా పాటించాలని జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది.

ఈ మాసంలో ఈ క్రింది లక్ష్యాలను సాధించాలి.

❖ జీరో లాండ్‌లైన్, జీరో ఓఎఫ్‌సి ఫాల్టులు.
❖ జీరో బ్రాడ్‌బ్యాండ్ ఫాల్టులు.
❖ కేబుల్ ఫాల్టులు 48 గంటలలోపు క్లియర్ చేయాలి.
❖ జీరో లీజ్డ్ లైన్ ఫాల్టులు.
❖ జీరో బిటిఎస్ ఫాల్టులు.
❖ కొత్త కనెక్షన్లు/బ్రాడ్‌బ్యాండ్/షిఫ్టింగ్ వర్క్ ఆర్డర్లు వెంటనే జారీ.
❖ సర్వీసులు/బిల్లుల జారీ తదితర విషయాలలో మరింత అప్రమత్తతో వ్యవహరించి వినియోగదారుడు వేరే కంపెనీకి వెళ్ళకుండా చూడటం.
❖ వినియోగదారుని నివాసానికి వెళ్ళి వాల్యూయాడెడ్ సర్వీసుల వినియోగం పై మరింత అవగాహన కల్పించడం.
❖ బ్యాటరీలు మరియు పవర్ ప్లాంట్ల నిర్వహణ మెరుగుదల.
❖ స్క్రాప్ మెటీరియల్ గుర్తింపు, అమ్మకం ద్వారా అదనపు ఆదాయం.
❖ స్క్రాప్ మెటీరియల్ అమ్మకం ద్వారా ఖాళీ అయిన స్థలాలను వినియోగించుకోవడం. సమయ పాలన పాటించడం.
❖ కస్టమర్ సర్వీసు సెంటర్లను ఉదయం 8 గంటల నుండి రాత్రి 9 గంటల దాకా, అవసరమైన పక్షంలో శని, ఆదివారాలు నిర్వహించడం.
❖ 'కస్టమర్ డిలైట్ మంత్' గురించి వినియోగదారుల్లో ప్రచారం కల్పించడం.
❖ ప్రతి ఉద్యోగి కనీసం ఇద్దరు ల్యాండ్‌లైన్/బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులను ఈ మాసంలో చేర్చడం.
❖ విద్యుత్ ఆదా.
❖ ప్రతి వారం సమీక్షా సమావేశాల నిర్వహణ.

ప్రజలకు మరింత సేవలు అందించడం ద్వారా బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకుందాం. ఇందుకోసం ఉద్యోగులందరూ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుని ఉత్సాహంగా విజయవంతం చేయాలని కోరుతూ...

హైదరాబాద్
12-04-2011

**జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ బిఎస్ఎన్ఎల్**
**ఎగ్జిక్యూటివ్ / నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్**
**ఆంధ్రప్రదేశ్ సర్కిల్**